


సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 18 మార్చి 2026 పేజీలు: 8





# ఈ యుద్ధం ..ఇంకెన్నాళ్లు..?

ఎకానమి ★ పాలిటి ★ బయాలజి ★ జాగ్రఫీ



ప్రాచీన భారతదేశ చరిత్ర

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి




11127 ఏఎల్‌పి పోస్టులు

APPSC,TGPSC
JL/DL/Group 2
General Studies

# ప్రాచీన భారతదేశ చరిత్ర

Concept based Questions

**1. గుప్తుల కాలం నాటి కులవ్యవస్థ స్వభావం ఏమిటి?**
1. కఠినం 2. ఉదారం
3. ఎవరికి నచ్చిన వృత్తి వారు చేపట్టవచ్చు
4. 2 మరియు 3

**2. హరప్పా నాగరికత తొలిదశ ప్రాంతం ఏది?**
1. లోథాల్ 2. చన్హుదారో
3. కిల్ఘుల్ మహ్మద్ 4. బన్వాలి

**3. వేదాంతాలు అనగా ఏవి?**
1. వేదాంగాలు 2. వేదాలు
3. ఉపవేదాలు 4. ఉపనిషత్తులు

**4. మౌర్యుల కాలంలో ఖజానాధికారిని ఏమన్నారు?**
1. సమాహర్త 2. సన్నిధాత
3. ఉగ్రంగ 4. ఉపరిక

**5. భద్రబాహుడు వీరిలో ఎవరికి గురువు?**
1. అశోక 2. దశరథ
3. బింబిసార 4. చంద్రగుప్త మౌర్య

**6. భీతర్‌గావ్, ఢియోఘర్, నాచన్ కఠార్, భూమ్రా.. ఇవి ఏమిటి?**
1. పాత రాతియుగపు గుహలు
2. పాత రాతియుగపు సమాధులు
3. కాకతీయుల దేవాలయాలు
4. గుప్తుల దేవాలయాలు

**7. పునర్ముద్రితా నాణేలలో ఉపయోగించిన లోహం ఏది?**
1. వెండి 2. రాగి
3. సీసం 4. ఫోటిన్

**8. 'వరుణ' ఏ కాలానికి చెందిన దేవుడు?**
1. మలివేదం 2. రుగ్వేదం
3. ఇతిహాసకాలం 4. ఇవేవీ కావు

**9. అశోకుడి పేరు రాయబడి ఉన్న 'మస్కీ' శాసనం కల రాష్ట్రం ఏది?**
1. మధ్యప్రదేశ్ 2. ఉత్తరప్రదేశ్
3. బీహార్ 4. కర్ణాటక

**10. దివ్యావదనం అనే బౌద్ధ గ్రంథం ఎవరిని గురించి చెబుతుంది?**
1. అశోకుడు 2. బుద్ధుడు
3. బింబిసార 4. అజాతశత్రువు

**11. మౌర్యుల కాలంనాటి భూమిశిస్తు ఏది?**
1. భీగా 2. కథి
3. తసబ్ 4. భాగ

**12. ఈ క్రింది వానిలో అర్ధమాగధి భాషలో రాయబడినవి ఏవి?**
1. కన్నడ సాహిత్యం 2. జైన సాహిత్యం
3. బౌద్ధ సాహిత్యం 4. వైదిక సాహిత్యం

**13. ఈ క్రింది వానిలో ఏ సామాజిక దుర్గుణ రుగ్వేదంలో లేదు?**
1. సతి 2. బాల్య వివాహాలు
3. నియోగ పద్ధతి 4. సతి మాత్రమే

**14. ఈ క్రింది వారిలో వాకాటకులు ఎవరి భక్తులు?**
1. విష్ణు 2. శివ
3. బసవ 4. బుద్ధ

**15. కన్నడ భాషను పోషించిన వారు ఎవరు?**
1. బాదామి చాళుక్యులు 2. రాష్ట్ర కూటులు
3. పల్లవులు
4. వేములవాడ చాళుక్యులు

**16. కౌటిల్యుడు తన అర్ధశాస్త్రంలో రాజుకు ఎలాంటి అధికారం ఇచ్చాడు?**
1. అత్యున్నత 2. అత్యల్ప
3. సామాన్యమైన 4. ఇవేవీకావు

**17. వేదకాలంలో సీత (లేదా) సిరా అనే పదం దేనిని సూచిస్తుంది?**
1. పన్ను 2. కత్తి
3. గొడ్డలి 4. నాగలి

**18. సంగం కాలం నాటి తమిళదేశంలో వెంగడం ఏ ప్రాంతపు సరిహద్దు?**
1. తూర్పు 2. ఉత్తరం
3. పడమర 4. దక్షిణ

**19. వెంగడం అనగా ఏమిటి?**
1. శ్రీకాళహస్తి 2. శ్రీశైలం
3. తిరుపతి 4. ఉదయగిరి

**20. కోనకమాన అనేది ఏ బుద్ధుడి బిరుదు ?**



## పాటలు, నృత్యాల ద్వారా భక్తి భావాన్ని ప్రచారం చేసింది ఎవరు?

1. అసీనబుద్ధ 2. నిల్చోన్న బుద్ధ
3. పద్మపాణి బుద్ధ 4. పూర్వజన్మ బుద్ధ

**21. మక్తమయూరులు అనగా ఎవరు?**
1. మయూరాలు మేపేవారు
2. విష్ణు మతస్థుల సమూహం
3. శైవుల సమూహం
4. వీరెవరూ కాదు.

**22. ఈ క్రింది వానిలో ఏది అశోకుడి రాజ్యంలో భాగం కాదు?**
1. కామరూప 2. ఆంధ్ర
3. బీహార్ 4. తోసలి

**23. మేరుతుంగుడు రచించిన గ్రంథం ఏది?**
1. ప్రబోధ చంద్రోదయం
2. ప్రబంధ చింతామణి 3. చింతామణి
4. ఇవేవీ కావు

**24. శాతవాహనుల కాలంలోని నాణేలు వీటితో చేయబడినాయి.**
1. బంగారం 2. వెండి
3. రాట 4. పైవన్నీ

**25. పాటలు, నృత్యాల ద్వారా భక్తి భావాన్ని ప్రచారం చేసింది?**
1. మీరాబాయి 2. చైతన్య
3. నానక్ 4. కబీర్

**26. అశోకుని స్తంభ శాసనాలలో ప్రధానంగా కన్పించే జంతువు ఏది?**
1. ఎద్దు 2. సింహం
3. ఏనుగు 4. పైవన్నీ

**27. భారతదేశంలో నాటక కళకు ఆద్యులు గ్రీకులు. కాగా గ్రీకులు అందించిన నాటక కళలో యువనిక అంటే ఏమిటి?**
1. నటుల సమూహం 2. తెరచాప
3. వేదిక 4. తెరగుడ్డ

**28. యువనప్రియ అనేది ఒక?**
1. బిరుదు 2. మిరియాలు
3. వర్ణగింజలు 4. ఒక నాణెం

**29. సంగమ సాహిత్యంలో ప్రస్తావించబడని రాజ్యం ఏది?**
1. చోళ 2. చేర
3. కదంబ 4. పాండ్య

**30. కనిష్కుడి కాలంలో రచించబడిన బౌద్ధ గ్రంథాలు కల భాష ఏది?**
1. తమిళం 2. ప్రాకృతం
3. పాళీ 4. సంస్కృతం

**31. ఈ క్రింది వానిలో ఏది గుప్తుల కాలం నాటి ప్రధాన లక్షణం?**
1. భూస్వామ్య వ్యవస్థ
2. దేవాలయాల నిర్మాణం 3. పంచమకులం
4. పైవన్నీ

**32. ఉత్తర భారతదేశంపై చెలరేగిన రాష్ట్రకూట రాజు ఎవరు?**
1. మొదటి కృష్ణ 2. రెండో కృష్ణ
3. ధృవ 4. గోవింద

**33. ఉపనిషత్తులు చర్చించిన ప్రధానాంశం ఏది?**
1. యజ్ఞాలు 2. నరకం గురించి
3. మరణానంతర జీవితం 4.ఇవేవీ కావు.

**34. రుగ్వేద శ్లోకాలలో ఎక్కువగా ప్రస్తావించిన నదులు ఏవి?**
1. గోదావరి, దాని ఉపనదులు
2. గంగా, దాని ఉపనదులు
3. సింధూ, దాని ఉపనదులు
4. నర్మదా, తపతి నదులు

**35. వేద సాహిత్యంలో అధర్వ అనగా ఎవరు?**
1. రుగ్వేదం చదివిన వారు
2. యజుర్వేదం చదివిన వారు
3. సామవేదం చదివిన వారు
4. ఉపనిషత్తులు చదివిన వారు

**36. ఏ వేదకాలం నాటి రుషి మొదటి సంగంనకు మధురైలో అధ్యక్షత వహించెను?**
1. భరద్వాజ 2. అగస్త్య
3. వశిష్ఠ 4. అత్రి

**37. తూర్పు భారతం వైపు బాగా ప్రాచుర్యం పొందిన (బెంగాల్) బౌద్ధ తెగ ఏది?**
1. హీనయానం 2. మహాయానం
3. వజ్రయానం 4. సంఖ్యాయానం

**38. లలిత విస్తరం అనే బౌద్ధ గ్రంథానికి సంబంధించిన వ్యాఖ్యానం ఏది?**
1. సుత్తనికాయ 2. మజ్జిమనికాయ
3. ధిగాని కాయ 4. పప్పుజ్జకాయ

**39. ఈ క్రింది ఏ రాజ్యంలో జైనాలయాలను అధికంగా నిర్మించారు?**
1. రాష్ట్ర కూటులు 2. బాదామి చాళుక్యులు
3. పల్లవులు 4. 1 మరియు 2

**40. హిలిమోడోరస్ యొక్క బెస్‌నగర్ గరుడ ధ్వజ స్తంభం తెలిపే అంశం ఏది?**
1. వాసుదేవుడి గురించి
2. ఇంద్రుడు గురించి
3. అగ్నిదేవుడు గురించి 4. ఇవేవీ గావు

**41. కణాదుడు రచించిన సాహిత్యం ఏది?**
1. వైశేషిక 2. న్యాయ
3. కల్ప 4. సంస్కార

**42. ఈ క్రింది వారిలో ఏ తెగకు చెందిన వారు కార్తికేయుడిని కొలిచారు?**
1. అర్జునాయనులు 2. యౌధేయులు
3. శిబిలు 4. క్రివ్యులు

**43. నిర్గ్రంథులు ఎవరు?**
1. బౌద్ధం 2. శైవం
3. వైష్ణవం 4. జైనం

**44. అశోకుడి 13వ శిలాశాసనంలో ప్రస్తావించబడిన వారు ఈ క్రింది వారిలో ఎవరు?**
1. చోళులు, సత్యపుత్రులు 2. చేర
3. పాండ్య 4. పైవన్నీ

**45. అలెగ్జాండర్‌కు సమకాలికుడైన సిరియా రాజు ఎవరు?**
1. టాలమి ఫిలడోల్ఫస్ 2. అంటియోకస్-2
3. మక్కా 4. కారిన్త్

**జవాబులు :**

1)4, 2)3, 3)4, 4)2, 5)4, 6)4, 7)2, 8)2, 9)4, 10)3, 11)4, 12)2, 13)4, 14)2, 15)2, 16)1, 17)4, 18)2, 19)3, 20)4, 21)3, 22)1, 23)2, 24)4, 25)2, 26)4, 27)4, 28)2, 29)3, 30)4, 31)4, 32)3, 33)3, 34)3, 35)2, 36)2, 37)3, 38)3, 39)4, 40)1, 41)1, 42)2, 43)4, 44)4, 45)2



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# ఎకానమి

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. ఈ క్రింది వానిలో మూలధనం కానిది ఏది?**
ఎ. భూములు బి. భవనాలు
సి. ఆహారం డి. యంత్రాలు

**2. ఆధునిక ఆర్థికశాస్త్రానికి పితామహుడుగా ఎవరిని పరిగణించబడతారు?**
ఎ. ఆడమ్‌స్మిత్ బి. కీన్స్
సి. మార్షల్ డి. డాల్టన్

**3. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనక పోయినప్పటికీ చెల్లించే వాటిని ఏమంటారు?**
ఎ. సబ్సిడీలు బి. తలసరి వినియోగం
సి. బదిలీ చెల్లింపులు డి. పైవన్నీ

**4. ఏ సంవత్సర ధరలను ఇతర సంవత్సర ధరలతో పోలిస్తే ఆ సంవత్సరంను ఏమంటారు?**
ఎ. ప్రస్తుత సంవత్సరం బి. ఆధార సంవత్సరం
సి. ఎ & బి డి. భవిష్య సంవత్సరం

**5. మంచి నౌకరు చెడ్డ యజమాని అని దేన్ని వ్యవహరిస్తారు?**
ఎ. వస్తువు బి. ద్రవ్యం
సి. భూములు డి. యంత్రాలు

**6. ధనవంతుడి ద్రవ్యం ఉపాంత ప్రయోజనం పేదవాడితో పోల్చినపుడు**
ఎ. తక్కువ బి. ఎక్కువ
సి. స్థిరం డి. ఏదీకాదు

7. ఆర్థిక అసమానతలను తొలగించుటకుఉపయోగించే పన్నులు ఏవి?
ఎ. పురోగామి పన్నులు బి. తిరోగామి పన్నులు
సి. అనుపాతపు పన్నులు డి. పైవన్నీ

**8. వర్తక నిబంధనలు దేనిని తెలుపుతాయి?**
ఎ. ఎగుమతి ధరల నిష్పత్తి
బి. దిగుమతి ధరల నిష్పత్తి
సి. ఎగుమతి, దిగుమతి ధరల నిష్పత్తి
డి. ఏదీకాదు

**9. ఈ క్రింది వాటిలో సరైనది ఏది?**
ఎ. కారల్ మార్క్స్ జర్మనీకి చెందిన వ్యక్తి
బి. కారల్ మార్క్స్ దాస్ కాపిటల్ గ్రంథ రచయిత




సి. కారల్ మార్క్స్ శాస్త్రీయ సామ్యవాద పితామహుడు
డి. పైవన్నీ సరైనవే

**10. ఫ్లో బ్యాక్ అనగా....**
ఎ. ఒక పరిశ్రమ యొక్క లాభాన్ని తిరిగి అదే పరిశ్రమ లోనే పెట్టుబడి పెట్టడం
బి. ఒక పరిశ్రమ యొక్క లాభాన్ని మరొక పరిశ్రమలో పెట్టుబడి పెట్టడం
సి. ఒక పరిశ్రమ యొక్క లాభాన్ని వివిధ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడం
డి. పైవన్నీ

11. జనాభా పరిణామ సిద్ధాంతంలో ఎన్ని దశలు ఉంటాయి?
ఎ. 2 బి. 3 సి. 4 డి. 5

**12. ఈ క్రింది వాటిని జతపరుచుము**
ఎ. ప్రణాళిక విరామం 1. 1992-97
బి. వార్షిక ప్రణాళికలు 2. 2002-07
సి. 8వ ప్రణాళిక 3. 1990-92
డి. 10వ ప్రణాళిక 4. 1966-69
ఎ. 1,2,3,4 బి. 4,3,1,2
సి. 1,2,4,3 డి. 4,3,2,1

**13. ఆర్థికవృద్ధి, ఆర్థికాభివృద్ధి రెండు పర్యాయపదాలు అని పేర్కొన్నది ఎవరు?**
ఎ. ఆర్థర్ లూయిస్
బి. నాసా సీనియర్
సి. ఎ.సి.పీగూ డి. పై వారందరూ

**14. ఆర్థికాభివృద్ధి జరిగే కొద్దీ వేగంగా అభివృద్ధి చెందే రంగం?**
ఎ. వ్యవసాయరంగం బి. పారిశ్రామిక రంగం
సి. సేవారంగం డి. పైవన్నీ

**15. అమర్త్యసేన్ గురించి సరైనవి**
ఎ. 1933లో బెంగాల్‌లో జన్మించాడు.
బి. 1999లో ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు.
సి. పేదరికాన్ని లెక్కించే పి-ఇండెక్స్ రూపకర్త
డి. అన్నీ సరైనవే

**16. జతపరుచుము**
ఎ. మొదటి ప్రపంచ దేశాలు 1. కమ్యూనిస్టు దేశాలు
బి. రెండవ ప్రపంచ దేశాలు 2. అభివృద్ధి చెందుతున్న దేశాలు
సి. మూడవ ప్రపంచ దేశాలు 3. పెట్టుబడిదారీ దేశాలు
ఎ. 1,2,3 బి. 3,1,2
సి. 2,1,3 డి. 3,2,1

**17. వ్యాపార చక్రాలలో సౌభాగ్యం తరువాత వచ్చే దశ ఏది?**
ఎ. పునరుజ్జీవనం బి. తిరోగమనం
సి. సౌభాగ్యం డి. ఆర్థిక స్థిరత్వం

**18. ప్రపంచ బ్యాంకు విషయంలో సరైనవి ఏవి?**
ఎ. దీనిని ఐబిఆర్‌డి అని పేరు
బి. ఐఎమ్ఎఫ్‌తో కలిపి బ్రెట్టన్ ఉడ్స్ అంటారు.
సి. ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉంది.
డి. పైవన్నీ సరైనవే

**జవాబులు :**
1)సి, 2)బి, 3)సి, 4)బి, 5)బి, 6)ఎ, 7)ఎ, 8)సి, 9)డి, 10)ఎ, 11)బి, 12)బి, 13)ఎ, 14)సి, 15)డి, 16)బి, 17)బి, 18)డి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## SSC, RRB, PSC Police, Bank Exams

# Analogy

**Analogy for Competitive Exams**

**Q 1: Federal Reserve System: USA:: RBI: ?**
A. India B. Pakistan
C. The United Kingdom D. Brazil
Ans: A. India
Explanation: Federal Reserve System is the central bank of the USA. Similarly, RBI is the central bank of India. Hence, option 1 is the correct answer.

**Q2: Joey: Kangaroo:: Calf:?**
A.Dog B.Cattle
C.Cat D. Rhinoceros
Ans: B. Cattle
Explanation: Young Kangaroo is called Joey. Similarly, a young one of Cattle is called Calf. Hence, option 2 is the correct answer.

**Q3: Cork: Pop:: Coins : ?**
A. Tinkle B. Ring
C. Rattle D. Zoom
Ans: A.Tinkle
Explanation: Pop is the sound made by Cork. Similarly, Tinkle is the sound made bycoins. Hence, option 1 is the correct answer.

Q4: **Octopus : Mollusca :: Earthworm : ?**
A.Vertebrata B. Arthropod
C. Platyhelminthes D. Annelida
Ans: D.Annelida
Explanation: Octopus belongs to the Mollusca family. Similarly, Earthworm belongs to Annelida. Hence, option 4 is




the correct answer.

**Q5: Goa : Panaji:: Gujarat: ?**
A. Ahmedabad B. Porbandar
C. Gandhinagar D. Kandla
Ans: C.Gandhinagar
Explanation: Panaji is the capital of Goa. Similarly, Gandhinagar is the capital of Gujarat. Hence, option 3 is the correct answer.

**Q6: Which of the following is the same as Nepal, Bhutan, Myanmar ?**
A.Pakistan B.Thailand
C.Malaysia D. Indonesia
Ans: A.Pakistan
Explanation: Nepal, Bhutan, Myanmar & Pakistan are the countries that touch their boundaries with India. Hence, option 1 is the correct answer.

**Q 7: Which of the following is the same as Toyota, Honda, BMW ?**
A. TVS B. Bajaj
C. Hero D. Mercedes
Ans: D. Mercedes
Explanation: Toyota, Honda, BMW, and Mercedes are four-wheel vehicle companies. Hence, option 4 is the correct answer.

**Q8: Which of the following is the same as Chemistry, Physics, Biology ?**
A.English B.Science
C. Maths D. Hindi
Ans:B Science
Explanation: Chemistry, Physics & Biology are part of Science. Hence, option 2 is the correct answer.

**Q9: Which of the following is the same as New Delhi, Tokyo, Dhaka ?**
A.Sri Lanka B.Pakistan
C. Bhutan D. Kathmandu
Ans: B.Pakistan
Explanation: New Delhi, Tokyo, Dhaka & Kathmandu are the capital of different countries. Hence, option 4 is the correct answer.

**Q10: Which of the following is the same as LBW, Bowled, Caught?**
A.Six B.Four
C. Runout D. No ball
Ans: C. Runout
Explanation: LBW, Bowled, Caught & Runout are different types of outs in cricket. Hence, option 3 is the correct answer.

Dr. M.Reddi Ramu,
Professor, (Dept of BS&H)
Viswam Engineering
College (Autonomous)
Madanapalli



# TG SSC BIOLOGICAL SCIENCE Model Paper

**TG SSC BIOLOGICAL SCIENCE**
**MODEL PAPER**
**PART-A**

**Time : 1hr 15mts** **Marks : 30**

SECTION - I (3x2=6)

* Answer the following Questions
* Write answer to each question in 3 to 4 sentences.

1. Write the materials required to conduct an experiment to prove that $CO_2$ is necessary for photosynthesis.
2. What would happen if diaphragm does not work properly?
3. Suggest any two programmes on avoiding pestcides and preventing soil pollution.

SECTION - II (3x4=12)

* Answer the following questions
* Write the answer in 5-6 sentences.


4. Explain the process of blood coagulation.
5. What will you do in your daily life to keep your heart healthy?
6. Observe the table given below and answer the following questions

| Alkaloid | Plant part | Uses |
|---|---|---|
| Qunine | Bank | Antimalarial drug |
| Caffeine | Seeds | Central nervous system stimulant |
| Nimbin | Seeds, Bark, leaves | Antiseptic |
| Reserpine | Root | Medicine for high blood pressure. |

i) Which parts of the plant yeild nimbin alkaloid?
ii) Name the alkaloids obtained from coffee plant.
iii) Which disease can be cured by using Quinine?
iv) Name the part of the plant which yeilds the medicine used in curing high B.P.?

SECTION - III (2x6=12)

* Answer any TWO questions.
* Write the answer in 8-10 sentences.



7. Explain the evidences of Evolution with Examples.
8. What procedure did you follow to understand the action of Saliva on flour? Write about the apparatus used and results obtained?
9. Draw the labelled figure of human female reproductive system and explain.

**PART - B**

**Time : 15 Minutes** **Marks : 10**

1. Each ATP molecule gives how many calories of energy? ( )
   A) 7600 Cal B) 7,800 Cal
   C) 7,200 Cal D) 7,400 Cal.
2. Which of the following statement is wrong? ( )
   A) Serum is the liquid portion formed after blood clotting.
   B) Lymph is the link between blood and tissues.
   C) The Xylem and Phloem transport water and food in plants.
   D) In insects closed type of circulatory system is seen.
3. Diabetes Insipidus means? ( )
   A)Concentrated Urine, Less Urination
   B) Dilute Urine, Excessive Urination.
   C) Concentrated Urine, Excessive Urination.
   D) Dilute Urine, Less Urination.
4. Leaf movement in mimosa helps to ` ( )
   A) Reduce Photosynthesis
   B) Protect from Grazers
   C) Releasing Phyto Hormones
   D) Regulate it's growth
5. Which part of the male reproductive system produces (Human) the sperm cells?
   A) Vasa deference
   B) Epididymis
   C) Seminiferous Tubules
   D) Scrotum
6. Which gas is produced in yeast experiment? ( )
   A) $O_2$ B) $CO_2$
   C) $NO_2$ D) $SO_2$
7. The region in brain portion that controls hunger signals ( )
   A) Medulla Oblongata
   B) Diencephalon C) Cerebrum
   D) Mid Brain
8. Palaeontologists deals with ( )
   A) Embryo logical evidences
   B) Fossil Evidences
   C) Vestigial Organ Evidences
   D) All
9. What does a food chain always start with ( )
   A) The herbivore
   B) The Carnivore
   C) The producer
   D) Omnivores
10. Person in given figure is suffering from ( )



   A) Obesity
   B) Kwashiorkor
   C) Marasmas
   D) Pellagra

**Chakinarapu Sathishkumar,**
M.Sc., M.A.,B.Ed.,
**School Asst.**



## ఆస్కార్ అవార్డులు

ప్రతిష్టాత్మక 98వ ఆస్కార్ (Oscars) అవార్డుల ప్రదానోత్సవం లాస్ ఏంజెల్స్ లో వైభవంగా జరిగింది. 2025 ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన సినిమాలకు గాను ఉత్తమ నటులు, టెక్నీషియన్లను ఎంపిక చేసి అకాడమీ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డులలో టైటానిక్ హీరో లియోనార్డో నటించిన 'వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్' ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ



నటుడు, అడాప్టడ్ స్క్రీన్ ప్లే, బెస్ట్ క్యాస్టింగ్, ఎడిటింగ్ విభాగాల్లో మొత్తంగా ఆరు అవార్డులను గెలుచుకుంది.

ర్యాన్ కూగ్లర్ దర్శకత్వంలో మైఖేల్ బీ జోర్డాన్ నటించిన 'సిన్నర్స్' ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఒరిజినల్ స్కోర్, ఉత్తమ సినిమాటోగ్రఫీ వంటి నాలుగు విభాగాలలో అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ అంతర్జాతీయ సినిమా విభాగంలో నార్వేకు చెందిన 'సెంటిమెంటల్ వాల్యూ' చిత్రం అవార్డు దక్కించుకుంది

**ఆస్కార్ అవార్డ్స్ 2026**

ఉత్తమ చిత్రం : వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఉత్తమ నటుడు: మైఖెల్ బి. జోర్డాన్ (సిన్నర్స్)
ఉత్తమ నటి: జెస్సీ బక్లే (హామ్నెట్)
ఉత్తమ దర్శకుడు: పాల్ థామస్ అండర్సన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
ఉత్తమ ఒరిజినల్ సాంగ్: గోల్డెన్ సాంగ్ (కె-పాప్ డిమాన్ హంటర్స్)
ఉత్తమ అంతర్జాతీయ చిత్రం: సెంటిమెంటల్ వాల్యూ (నార్వే దేశపు సినిమా)
ఉత్తమ సినిమాటోగ్రఫీ: ఆటమ్ డురాల్డ్ అర్కపా (సిన్నర్స్)
ఉత్తమ ఎడిటింగ్: యాండీ జుర్గెన్సన్ (వన్ బ్యాటిల్ ...)
ఉత్తమ సంగీతం: లుడ్విగ్ గోరాన్సన్ (సిన్నర్స్)
ఉత్తమ సౌండ్: గరేత్ జాన్, ఏఐ నెల్సన్, గ్వెన్డొలిన్ యేట్స్ విర్టల్, గేరీ ఎ.రిజో, జువాన్ పెరల్ట (ఎఫ్ 1)
ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: మిస్టర్ నోబడీ ఎగైన్ పుతిన్
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం: ఆల్ ద ఎంప్టీ రూమ్స్
ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్: జో లెటరి, రిచర్డ్ బనెహం, ఎరిక్
సైండన్, డేనియల్ బారెట్ (అవతార్: ఫైర్ అండ్ యాష్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: తమర డేవెరల్, షేన్ వ్యూ (ఫ్రాంకెన్ స్టీన్)
ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్ప్లే: ర్యాన్ కూగ్లర్ (సిన్నర్స్)
ఉత్తమ సహాయ నటుడు: షాన్ పెన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
ఉత్తమ సహాయ నటి : అమీ మాడిగన్ (వెపన్స్)
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం: ద గర్ల్ హు క్రైడ్ పర్ల్స్
ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిలిం: కె-పాప్ డిమాన్ హంటర్స్

## గద్దర్ అవార్డులు

తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన నటులను, దర్శకులను, సాంకేతిక నిపుణులను సత్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ గాయకుడు గద్దర్ పేరిట చలనచిత్ర అవార్డులను ప్రకటిస్తోంది. 2025వ సంవత్సరానికి గానూ ఈ జాబితాను వెల్లడించారు. ఉత్తమ చిత్రంగా రాజ్ వెడ్స్ రాంబాయి, ఉత్తమ నటుడిగా తండేల్ చిత్రానికి గానూ నాగచైతన్య ఎంపికయ్యారు.



మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్ ప్రకటించారు. అలాగే విలక్షణ నటి జయసుధకు అక్కినేని నాగేశ్వర రావు అవార్డ్ ప్రకటించారు.

**గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ తుది జాబితా:**

ఉత్తమ నటుడు – నాగ చైతన్య (తండేల్)
ఉత్తమ నటి – రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్)
ఉత్తమ చిత్రం – రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ ద్వితీయ చిత్రం – దండోరా
ఉత్తమ తృతీయ చిత్రం – ది ప్రీ వెడ్డింగ్ షో
నేషనల్ ఇంటిగ్రిటీ సినిమా – తండేల్
ఉత్తమ పర్యావరణ చిత్రం – ఇగ్వా
ఉత్తమ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్ – లిటిల్ హార్ట్స్
ఉత్తమ వినోదాత్మక చిత్రం – సంక్రాంతికి వస్తున్నాం
ఉత్తమ సోషల్ మెసేజ్ చిత్రం – కోర్టు
ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ మూవీ – మిరాయ్
ఉత్తమ బాలల చిత్రం – అనగనగనా
ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ సపోర్టింగ్ నటుడు – శివాజీ
ఉత్తమ సపోర్టింగ్ నటి– భూమిక
ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ కె రాబిన్ (దండోరా)
ఉత్తమ నేపథ్య గాయకుడు – అనురాగ్ (రాజు వెడ్స్ ..)
ఉత్తమ నేపథ్య గాయని – సాహితి చాగంటి (కన్నప్ప)
ఉత్తమ హాస్యనటుడు – కృష్ణ తేజ (జిగ్రీస్)
ఉత్తమ బాలనటుడు – రోహన్ రాయ్ (ప్రీ వెడ్డింగ్ షో)
ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా)
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ – అనిల్ రావిపూడి
ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తిక్ (మిరాయ్)
ఉత్తమ ఎడిటర్– శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్)
ఉత్తమ కొరియోగ్రాఫర్ -- గిర గిర గిర
ఉత్తమ ఆర్ట్ డైరక్టర్ -- తోట తరణి ఛాంపియన్
ఉత్తమ మేల్ యాక్టర్ -- చైతూ జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ నటి -- అనంతిక (8 వసంతాలు)
స్పెషల్ జ్యూరీ హీరో -- రోషన్ (చాంపియన్)
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు -- కమల్ హాసన్
బి.ఎన్.రెడ్డి ఫిల్మ్ అవార్డు -- సింగీతం శ్రీనివాసరావు



# ఈ యుద్ధం ..ఇంకెన్నాళ్లు..?

**ఫిబ్రవరి 28న ఇరాన్ మీదకి ఇజ్రాయిల్, అమెరికా దళాలు బాంబులతో దాడులు మొదలుపెట్టి, ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఈ దాడుల ఫలితంగా ఇరాన్లో అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించింది. అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేస్తోంది. ఇజ్రాయిల్ ప్రాంతీయ ఆధిపత్యం, అమెరికా ప్రపంచ ఆధిపత్యం కోసం ఈ యుద్ధాన్ని సాగిస్తుండటం, అగ్ర నాయకులు మరణించినా లొంగ కుండా చమురు రవాణాకు అడ్డంకులు సృష్టించి ప్రపంచ దేశాలను ఇరాన్ ప్రభావితం చేస్తూండటంతో ఈ యుద్ధం ఇంకెన్నాళ్లని సమిధలౌతున్న సామాన్య మానవులు ప్రశ్నిస్తున్నారు.**

'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ప్రారంభమైన అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో అపార ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించింది. ఇరాన్ సుప్రీం ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులు అందరూ యుద్ధం మొదటి రోజునే హతమయ్యారు. టెహ్రాన్, సనాందాజ్, ఇస్ఫహాన్ తదితర ప్రధాన నగరాలపై బాంబుల వర్షం కురిపించటంతో దాదాపు 2000మంది పౌరులు హతమయ్యారు, పదివేల మందికి పైగా గాయపడ్డారు. అమెరికన్ క్షిపణి ఒకటి ఒక పాఠశాలను భస్మీపటలం చేసిన ఘటనలో 168 మంది బాలలు, 14 మంది ఉపాధ్యాయులు మాడి మసైపోయారు. కొత్త అధినేతను ఎన్నుకున్నది. సైనిక శ్రేణులకు కొత్త నాయకులను నియమించింది. కొత్త అధినేతను, సైనికాధికారులనూ తుదముట్టిస్తామని అమెరికా ఇజ్రాయెల్ ప్రకటించాయి. కానీ ఇరాన్ ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు, శత్రువుకు లొంగలేదు. గల్ఫ్‌లోని అమెరికా స్తావరాలపై దాడులు చేస్తోంది. హోర్మోజ్ జల సంధిని మూసివేయటం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభానికి కారణమైంది.

**దాడికి కారణాలు...**

ఏ దేశంపై చేయడానికైనా అమెరికా బూచీగా చూపించే అంశం అణ్వాయుధాలు కలిగి ఉండడం. ఇరాన్ పెద్ద ఎత్తున శుద్ధిచేసిన యురేనియంను నిల్వ చేసుకుందని, అణ్వస్త్రాల అభివృద్ధిని దాదాపుగా పూర్తి చేసిందని అమెరికా ఆరోపించింది. ఖతార్ మధ్య వర్తిత్వంలో ఇరాన్తో చర్చలు జరిపారు. యుద్ధం ప్రారంభ మయ్యే సూచనలను పసిగట్టిన ఒమన్ విదేశాంగమంత్రి అమెరికా వెళ్లి 'శుద్ధి చేసిన యురేనియంను నిల్వ చేసుకోకుండా ఉండేందుకు' ఇరాన్ అంగీకరించిందని, ఎట్టి పరిస్థితులలోనూ 'అణ్వస్త్రాల తయారీకి పూనుకోబోమని' హామీ ఇచ్చిందని నివేదించారు. అయినా ఒమన్ మాటను ట్రంప్ ఖాతరు చేయలేదు. ఇరాన్‌పై దాడులకు ఆదేశించారు. ఇజ్రాయెల్ ప్రోత్సాహంతో యుద్ధానికి దిగిన అమెరికా తొలి రోజే ఇరాన్ సుప్రీం ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులందరినీ హతమార్చింది. మరి వెంటనే యుద్ధం ఆపేయవచ్చు కదా.. కానీ అలా జరగలేదు. ఇరాన్ మీద ఆధిపత్యం సాధించి ఆ ఆధిపత్యంతో ఇరాన్లో అపారంగా దొరికే 'చమురు' నిల్వలను తమ అదుపులో ఉంచుకోవటం అమెరికా అసలు లక్ష్యం. గతంలో వెనిజులాలు సైతం అమెరికా ఇలానే చేసింది.

ఇజ్రాయెల్ విస్తరణవాదానికి ఇరాన్ పెద్ద అవరోధం కావచ్చు కానీ, అమెరికాకు ఇరాన్ ఏ విధంగానూ ముప్పు కాదు. 2025 జూన్‌లో ఇరాన్‌కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ మిడ్నైట్ హ్యామర్' పేరిట అమెరికా దాడులు నిర్వహించింది. ఆ దాడుల అనంతరం 'ఇరాన్లో యురేనియం శుద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. మరి ఆ విధంగా నష్టపోయిన తరువాత కూడా ఇరాన్ ఎలా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకున్నది? అవి ఎక్కడ ఉన్నాయి? వాటి విషయమై ఐక్యరాజ్య సమితికి ఒక నివేదిక సమర్పించాలని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అమెరికా విజ్ఞప్తి చేయలేదు. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండి ఉంటే.. ఈ పాటికే వాటిని ప్రయోగించి ఉండేది. ఐనా ఏదేశం అణ్వస్త్రాలను కలిగి ఉండాలి, ఏ దేశం ఆ మారణాయుధాలను కలిగి ఉండకూడదని నిర్ణయించే, నిర్దేశించే అధికారం అమెరికాకు ఎవరిచ్చారు..?

**యుద్ధం లక్ష్యం..?**

అమెరికా–ఇజ్రాయిల్ దేశాలు సాగిస్తున్న యుద్ధం లక్ష్యం ఇరాన్ మీద ఆధిపత్యం. ఆ ఆధిపత్యం వల్ల, ఇరాన్లో అపారంగా దొరికే 'చమురు' తో పాటు, జింకూ, రాగీ, ఇనుమూ, బంగారమూ, బొగ్గూ, లిథియం వంటి విలువైన ఖనిజాల్నీ, లోహాల్నీ దోచుకోవటమే.

**డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఏమిటి?**

ఇరాన్పై యుద్ధానికి దిగడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు రోజుకోవిధంగా మారుతున్నాయి. తొలుత 'ఇరాన్ను అణ్వస్త్ర రహితం చేయడం' అని ప్రకటించారు. ఆ తరువాత 'ఇరాన్ సైనిక సామర్థ్యాల సంపూర్ణ నిర్మూలన' అన్నారు. పిదప, పాలనా వ్యవస్థ మార్పుగా ప్రకటించారు. ఇప్పుడు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలంటున్నారు. 'మీ ప్రభుత్వాన్ని కూల దోయండి, దేశ పాలనను మీ చేతుల్లోకి తీసుకోండి, మీకు ఇదొక అవకాశం' అని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని ఇరానియన్లు ఏ మాత్రం పట్టించుకోవటం లేదు. నాయకులు లేకపోయినా దాడులు ఆగటం లేదు.



**ఫలితం......**

ట్రంప్ దుస్సాహసం ఫలితంగా చమురు ధరలు మిన్నంటాయి. బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు పైగా పెరిగింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోంది. ట్రంప్ పాలన పట్ల అసంతృప్తి తీవ్రమవుతోంది. యుద్ధ వ్యయాలు రోజుకు 200 కోట్ల డాలర్లు అని నిపుణులు అంచనా వేశారు.

**ప్రపంచ దేశాలపై ప్రభావం**

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం బాధిత దేశాన్ని ధ్వంసం చేస్తోంది. పశ్చిమాసియా అంతటా అల్ల కల్లోలం సృష్టిస్తోంది. ఆ యుద్ధ ప్రభావం ఇరాన్, పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కావడం లేదు. దాని పర్యవసానాలు సమస్త దేశాలనూ సమస్యల సుడిలోకి నెట్టివేస్తున్నాయి. హోర్మోజ్ జల సంధిని మూసివేయటం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం తలెత్తింది. ఎల్పీజీ సిలిండర్ల కొరత ఏర్పడింది. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. హోటళ్లు మూసివేస్తున్నారు.

**ఇరాన్, హమాస్ బంధానికి బీటలు...**

పశ్చిమాసియాలో యుద్ధం వేగంగా విస్తరిస్తున్న వేళ ఇరాన్, హమాస్ బంధానికి తొలిసారిగా బీటలు వారుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులు చేయొద్దని పాలస్థీనాకు చెందిన మిలిటెంట్ గ్రూప్ హమాస్ బహిరంగంగా ఇరాన్ను కోరింది. గల్ఫ్ దేశాల నుంచి తనకు అందుతున్న ఆర్థిక, దౌత్యపరమైన మద్దతు ఆగిపోతుందనే ఆందోళనతోనే హమాస్ ఈ ప్రకటన చేసిందని పరిశీలకుల భావన. మరి దీనిపై ఇరాన్ ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి.

**భారత్ వైఖరి ...**

పశ్చిమాసియా వివాదాలు, సంఘర్షణల్లో భారత్ గతంలో సంయమన వైఖరితో వ్యవహరించింది. అయితే ఇటీవల మారిన పరిస్థితుల నేపథ్యం లో భారత్ ఇజ్రాయెల్‌కు కొంత అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది మార్చి 12న ఇరాన్‌ను మాత్రమే ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన తీర్మానానికి భారత్ మద్దతునిచ్చింది.

'మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందు బాటులో ఉంటుంది. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ భారత్ను అమెరికా శిబిరంలో చేరాలని చేసిన ప్రతిపాదనకు చెప్పిన సమాధానం అది. అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని చెప్పారు ఇందిర. దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా. భారతదేశ విదేశాంగ విధానం అలీన విధానం గానే కొనసాగింది. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగా ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమత మవుతున్నప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు.

రష్యా తన ప్రాబల్యాన్ని కోల్పోయి, అమెరికా ఆధిపత్యంలోని ఏకధృవ ప్రపంచం ఏర్పడటంతో సమీకరణాలు మారాయి. నేడు ప్రభుత్వ విదేశాంగ విధానంలో మార్పు వచ్చింది. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ను గెలిపించాలని ఇండియన్ డయాస్పోరాకు పిలుపునిచ్చారు. మొదట వారి మైత్రి బాగానే ఉంది. కానీ భారత్పై ఏకపక్షంగా భారీగా పన్నుల విధింపు, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు, ఇరాన్ నుంచి చమురు దిగుమతి చేసుకోరాదని హెచ్చరించటంతో భారత్ అమెరికా మధ్య దూరం పెరిగింది.

వెనెజువెలా అధినేత నికోలస్ మదురోను అమెరికా కిడ్నాప్ చేసి తీసుకెళ్లినప్పుడు ఆ దుశ్చర్యను భారత్ ఖండించలేదు. పశ్చిమాసియాలో ప్రస్తుత నిర్హేతుక యుద్ధాన్ని ఖండిస్తూ మన దేశం బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

ఇటీవల విశాఖలో జరిగిన నేవీ ఫీట్లో పాల్గొని స్వదేశానికి బయలుదేరిన ఇరాన్ ఓడను హిందూ మహాసముద్రంలో అమెరికా అత్యంత అమానుషంగా ముంచేసిన ఘటనపై భారత్ ప్రశ్నించలేదు. హిందూ మహాసముద్రంలో దొంగచాటుగా అమెరికా తన జలాంతర్గాములను మోహరిస్తే దానిని తప్పని ఖండించలేదు. ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య జరిగిన ఆరు రోజుల అనంతరం భారత్ దౌత్యాధికారి ఒకరు ఢిల్లీలోని ఇరాన్ కాన్సులేట్కు వెళ్లి మొక్కుబడి సంతాపం తెలిపి వచ్చారు. నెల రోజులపాటు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసుకోవడానికి భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమతి ఇవ్వడం మన సార్వభౌమత్వాన్ని ప్రశ్నించటమే.

**ఆలస్యంగా మేల్కొన్న భారత్..**

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను కలవరపెడుతున్న వేళ భారత ప్రధాని దౌత్యపరమైన ముందడుగు వేశారు. ఇరాన్ ప్రాంతంలోని తీవ్రమైన పరిస్థితిని చర్చించడానికి ఆదేశ అధ్యక్షుడు డాక్టర్ మసౌద్ పెజెష్కియన్తో ఫోన్లో మాట్లాడారు. "ప్రాంతీయ భద్రత, శాంతి స్థాపన కోసం భారత్ కట్టుబడి ఉంది. ఉద్రిక్తతలు తగ్గించి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు" ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం, పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

**హోర్మూజ్ జలసంధిలో భారత్‌కు అనుమతి..**

ప్రపంచ వ్యాప్తంగా సరఫరా అయ్యే చమురు, ఎల్‌ఎన్జీలో ఐదో వంతు ప్రయాణించే హోర్మూజ్ జలసంధి ప్రస్తుతం యుద్ధం వల్ల స్తంభించిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే ఎల్పీజీలో 90 శాతం ఈ మార్గం నుంచే వస్తుంది. ఇప్పటికే దేశంలోని అనేక రెస్టారెంట్లు గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. భారత ప్రభుత్వ చర్చల ఫలితంగా హోర్మూజ్ జలసంధిలో భారత జెండా ఉన్న నౌకలపై దాడి చేయమని, భారత్‌కు అనుమతిస్తామని ఇరాన్ ప్రకటించింది.

**లబ్ధి పెట్టుబడిదారులకే...**

రెండు దేశాల మధ్య గానీ, రెండు కూటముల మధ్య గానీ యుద్ధాలు జరిగితే లాభపడేది, యుద్ధ సామాగ్రిని తయారు చేయించే పెట్టుబడిదారులే. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంలో, వందల, వేల సంఖ్యలో ఆయుధాలు ఖర్చుయిపోతూ, ఆయుధాల కొరత ఏర్పడుతూ వుంది. సౌదీ అరేబియా, కువైట్, లెబనాన్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్, ఖతర్‌లు అమెరికా నించీ కోట్ల కోట్ల డాలర్లు ఖర్చుపెట్టి ఆయుధాలని కొని తీరాలి.! అటు ఇరాన్ సైతం ప్రజల కనీస అవసరాలను కాదని ఆయుధాలకోసం కోట్ల ధనం వెచ్చించాలి.

'యుద్ధం క్రూరమైనది, నిరర్థకమైనది, మూర్ఖమైనది' అని జనరల్ ఐసెన్ హోవర్ (రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల సేనలకు నేతృత్వం వహించిన సైనికాధికారి, 1950వ దశకంలో అమెరికా అధ్యక్షుడు) అన్నారు. ఆయన అనుభవపూర్వకంగా చెప్పిన సత్యమది. నాలుగు సంవత్సరాల క్రితం పొరుగు దేశం ఉక్రెయిన్ పై రష్యా దాడి చేసింది. అంతిమ విజయం రష్యాకు ఇంకా యోజనాల దూరంలో ఉన్నది. మరో పక్క రష్యా రుణ భారం పెరిగిపోయింది.

యుద్ధాన్ని ప్రారంభింటం తేలికే కానీ దాన్ని ఎలా ముగించాలన్నదే కష్టం. ప్రస్తుతం అమెరికా అదే సందిగ్ధంలో ఉంది. గతంలో ఆఫ్ఘనిస్థాన్‌లో ఎదురైన పరిస్తితులు కళ్లముందు కదులుతున్నాయి. మరోవైపు అమెరికాలో ధరల పెరుగుదల వల్ల యుద్ధాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంతో అల్లాడుతూ యుద్ధ ముగింపు కోసం ఎదురు చూస్తున్నాయి. భారతదేశం సహా ప్రపంచ దేశాలు అమెరికాపై ఒత్తిడి తెచ్చి అదిశగా ప్రయత్నించాలి.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

## CURRENT AFFAIRS - 2025

**1. ప్రపంచంలోనే మొదటి ఇంధన - అక్షరాస్యత నగరంగా అవతరించే లక్ష్యంతో ఏ నగరం క్లైమెట్ మిషన్‌ను ప్రారంభించింది?**
1. నాగపూర్ 2. ఇండోర్
3. పాట్నా 4. హైదరాబాద్

**2. భారతీయులకు 10 లక్షలకు పైగా వలసేతర వీసాలు జారీ చేసిన దేశంగా ఏ దేశం రికార్డు సృష్టించింది?**
1. అమెరికా 2. కెనడా
3. దక్షిణాఫ్రికా 4. ఇండోనేషియా.

**3. సముద్రంపై భారతదేశం యొక్క మొదటి గాజు వంతెనను ఇటీవలే ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1. మహారాష్ట్ర 2. కేరళ
3. గోవా 4. తమిళనాడు

**4. నొప్పి లేని ఇంజెక్షన్ కోసం సూది రహిత "షాక్ సిరంజి"ని ఏ IIT ఇటీవలే అభివృద్ధి చేసింది?**
1. IIT - పాలక్కడ్ 2. IIT - మండి
3. IIT- ముంబాయి 4. IIT -రూర్కి

**5. న్యూఢిల్లీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పూజారి గ్రాంథి పథకం క్రింద ప్రతి నెల అర్చకులకు / పూజారులకు ఎన్ని రూపాయలు ఇవ్వనున్నారు?**
1. 12,000/- 2. 13,500/-
3. 15,000/- 4. 18,000/-

**6. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం, భారత దేశంలో అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి ఎవరు?**
1. ఎనుముల రేవంత్ రెడ్డి
2. అరవింద్ కేజ్రివాల్ 3. పినయన్ విజయన్
4. నారా చంద్రబాబు నాయుడు

**7. ఇటీవలే ఏ మంత్రిత్వ శాఖ 2025 సంవత్సరాన్ని సంస్కరణల సంవత్సరంగా ప్రకటించింది?**
1. రక్షణ మంత్రిత్వ శాఖ
2. హటరీం మంత్రిత్వ శాఖ
3. గ్రామీణ, అభివృద్ధి మంత్రిత్వ శాఖ
4. వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**8. దేశీయ విమానాలలో Wi-Fi ఇంటర్నెట్ సేవలను ప్రారంభించిన మొదటి భారతీయ విమానయాన సంస్థ ఏది?**
1. ఎయిర్ ఇండియా 2. ఇండిగో
3. మెరిగోల్డ్ ఏవియేషన్ 4. విస్తారా

**9. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు బురఖా ధరించడాన్ని ఇటీవలే ఏ దేశం నిషేధించింది?**
1. నేపాల్ 2. లావోస్
3. స్విట్జర్లాండ్ 4. ఫ్రాన్స్

**10. ఇటీవలే ఏ దేశం మరణ శిక్షను నిషేధించడానికి చట్టం చేసింది?**
1. జింబాబ్వే 2. స్విట్జర్లాండ్
3. థాయిలాండ్ 4. నెదర్లాండ్

**11. ఇటీవలే ఏ దేశంలో బాల్య వివాహాలను అంతం చేయాలనే ప్రచారం ప్రారంభించింది?**
1. నేపాల్ 2. స్విట్జర్లాండ్
3. జింబాబ్వే 4. నెదర్లాండ్

**12. 2025 లో కేంద్ర ప్రభుత్వం క్రింది వారిలో ఎవరికి ఖేల్ రత్న అవార్డులను ప్రకటించింది?**
ఎ. హర్మన్ ప్రీత్ సింగ్ బి. మను బాకర్
సి. గుకేష్ డి. డి. ప్రవీణ్ కుమార్
కోడ్:
1. ఎ, బి , సి మాత్రమే 2. ఎ, సి , డి మాత్రమే
3. ఎ, బి , డి మాత్రమే 4. ఎ, బి, సి ,డి

**13. 2025 లో కేంద్ర ప్రభుత్వం ఖేల్ రత్న అవార్డులను నలుగురికి ప్రకటించింది. అయితే వారు ఏ క్రీడల అంశాలలో పొందారో జతపరచండి?**
ఎ. గుకేష్ 1. షూటింగ్
బి. మను బాకర్ 2. పారా అథ్లెటిక్స్
సి. హర్మన్ ప్రీత్ సింగ్ 3. హాకీ
డి. ప్రవీణ్ కుమార్ 4. చెస్
కోడ్:
1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-4, బి-1,సి-2, డి-3
4. ఎ-4, బి-1, సి-3, డి-2

**14. జమ్మూ కాశ్మీర్ అండ్ లడఖ్: త్రూ ది ఏజెస్ అనే పుస్తకాన్ని ఇటీవలే కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. అయితే ఈ పుస్తక రచయిత ఎవరు?**
1. రఘువేంద్ర తన్వర్ 2. శశి థరూర్
3. సల్మాన్ రద్దీ 4. అరుంధతి రాయ్

**15. ఇటీవలే, ఏ రాష్ట్రానికి చెందిన అటవీ శాఖ మహాభారతం ఆధారంగా పార్కు అభివృద్ధి చేసింది?**
1. ఉత్తర ప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. కర్ణాటక 4. ఉత్తరాఖండ్

**16. దేశంలో మొట్టమొదటి కోస్టల్ మరియు వాడర్ పక్షుల గణన ఎక్కడ నిర్వహించారు?**
1. జాంనగర్ - గుజరాత్
2. దాల్ సరస్సు - కశ్మీర్
3. రేణుక సరస్సు - హిమాచల్ ప్రదేశ్
4. ఇండోర్ - మధ్యప్రదేశ్

**17. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం మయన్మార్ దేశంతో సరిహద్దు ప్రాంతాలన్నీ ఫెన్సింగ్ వేయాలని నిర్ణయించింది. దాదాపు 1643 కి. మీ. కంచె వేయనున్నారు. అయితే ఈ కంచె మన దేశంలోని ఏ రాష్ట్ర సరిహద్దు వెంబడి వేయనున్నారు?**
ఎ. మేఘాలయ బి. మణిపూర్
సి. మిజోరాం డి. నాగాలాండ్
ఇ. అరుణాచల్ ప్రదేశ్
1. ఎ, బి , సి మాత్రమే
2. ఎ, సి, డి , ఇ మాత్రమే
3. బి, సి, డి , ఇ మాత్రమే
4. ఎ, బి, డి , ఇ మాత్రమే

**18. క్రింది వాటిలో సరి అయినవి ఏవి?**
ఎ. 18వ ప్రవాసీ భారతీయ దివాస్ ఒడిషా లోని భువనేశ్వర్లో జరిగింది.
బి. 18వ ప్రవాసీ భారతీయ దివాస్ యొక్క థీమ్ అభివృద్ధి చెందిన భారతదేశానికి విదేశీ భారతీయుల సహకారం.
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. ఏదీ కాదు

**19. అటవీ పర్యావరణ వ్యవస్థకు హరిత GDP అనుసంధానం చేసిన మొదటి రాష్ట్రం ఏది?**
1. ఛత్తీస్ ఘడ్ 2. కేరళ
3. మిజోరం 4. సిక్కిం

**20. భారత సైన్యం ఇటీవల "నో యువర్ ఆర్మీ ఫెయిర్ను ఎక్కడ నిర్వహించింది?**
1. హైదరాబాద్ 2. విశాఖపట్నం
3. నాగపూర్ 4. ఇండోర్



**21. క్రింది వాటిలో సరి అయినవి ఏవి?**
ఎ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని భారత్ మండపంలో గ్రామీణ భారత్ మహటరీత్సవ్ 2025 ను ప్రారంభించారు.
బి. "విక్షిత్ భారత్ 2024 కోసం నిలకడగల గ్రామీణ భారత దేశాన్ని నిర్మించడం అనేది మహోత్సవం యొక్క థీమ్
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. ఏదీ కాదు

**22. మట్టిలోని విషపూరిత కాలుష్యాలను తినే మరియు ఉప ఉత్పత్తిగా ఉపయోగపడే పోషకాలను ఉత్పత్తి చేయగల బాక్టీరియా ఏ IIT పరిశోధకులు గుర్తించారు?**
1. IIT -ముంబై 2. IIT - మండి
3. IIT - పాలక్కడ్ 4. IIT - హైదరాబాద్

**23. ఏ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటుంది?**
1. ఆంధ్ర ప్రదేశ్ 2. తెలంగాణ
3. ఉత్తర ప్రదేశ్ 4. ఢిల్లీ

**24. భారతదేశంలో మొట్టమొదటి ఆర్గానిక్ ఫిషరీస్ క్లస్టర్ ఇటీవల ఎక్కడ ప్రారంభించబడింది?**
1. సిక్కిం 2. అస్సాం
3. కేరళ 4. పశ్చిమ బెంగాల్

**25. భారతదేశం ప్రపంచంలో ఎన్నవ అతిపెద్ద మెట్రో రైలు నెట్వర్క్ కలిగి ఉంది?**
1. మొదటి 2. రెండవ
3. మూడవ 4. నాల్గవ

**26. ఎస్.టి విద్యార్థులలో డ్రాపౌట్ రేటును తగ్గించే లక్ష్యంతో ఏ రాష్ట్ర సంక్షేమ శాఖ వారు "షాహిద్ మధోసింగ్ హాత్ ఖర్చా పథకం ప్రారంభించారు?**
1. ఉత్తర ప్రదేశ్ 2. ఉత్తరాఖండ్
3. కర్ణాటక 4. ఒడిషా

**27. కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరి ఇటీవల రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్-2025 ను ఎక్కడ ప్రారంభించారు?**
1. ముంబై 2. నాగ్పూర్
3. మధురై 4. లక్నో

**28. ఇటీవల ఏ దేశం BRICS గ్రూప్లో 10వ పూర్తికాల సభ్య దేశంగా మారింది?**
1. భూటాన్ 2. శ్రీలంక
3. నేపాల్ 4. ఇండోనేషియా

**29. ఇండస్ ఫుడ్ 2025 ఎగ్జిబిషన్ ఇటీవల ఎక్కడ నిర్వహించబడుతుంది?**
1. గ్రేటర్ నోయిడా 2. నాగపూర్
3. ఢిల్లీ 4. చెన్నై

**30. సింధు నాగరికత లిపిని డీకోడ్ చేసినవారికి ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 1 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది?**
1. కేరళ 2. గుజరాత్
3. రాజస్తాన్ 4. తమిళనాడు

**31. ఆర్మీ, పోలీస్ మరియు పారామిలిటరీ బలగాలలో రిక్రూట్మెంట్ కోసం యువతను సిద్ధం చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం "పార్థ" పథకాన్ని ప్రారంభించింది?**
1. ఉత్తర ప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. బీహార్ 4. మధ్యప్రదేశ్

**32. క్రింది వాటిలో సరి అయినవి ఏవి?**
ఎ. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కొత్త ఛైర్మన్ గా వి. నారాయణ్ నియమితులైనారు.
బి. 8వ ఇండస్ ఫుడ్ ఎగ్జిబిషన్ గ్రేటర్ నోయిడాలో జరిగింది.
సి. 18వ ప్రవాసీ భారతీయ దివాస్ ఒడిషా లోని భువనేశ్వర్లో జరిగింది.
డి. ఇండియన్ ఓపెన్ బాడ్మింటన్ టోర్నమెంట్ న్యూఢిల్లీలో జరిగింది.
1. ఎ, బి , సి మాత్రమే
2. బి, సి , డి మాత్రమే
3. ఎ, సి ,డి మాత్రమే 4. ఎ, బి, సి ,డి

**33. ఏ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పనితీరును అంచనా వేయడానికి "గుణోత్సవ్ 2025" ని ప్రారంభించింది?**
1. సిక్కిం 2. మిజోరం
3. అస్సాం 4. మేఘాలయ

**34. ఏ రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ క్లౌడ్తో కలిసి AI పవర్డ్ అగ్రికల్చర్ నెట్వర్క్ను ప్రారంభించింది?**
1. అస్సాం 2. ఒడిషా
3. మధ్యప్రదేశ్ 4. ఉత్తరప్రదేశ్

**35. అటవీ నేరాల కోసం ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం "గరుణాక్షి" ఆన్లైన్ ఎఫ్ఎస్ఆర్ విధానాన్ని ప్రారంభించింది?**
1. అస్సాం 2. ఉత్తర ప్రదేశ్
3. మధ్య ప్రదేశ్ 4. కర్ణాటక

**36. భారత దేశంలో మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైల్వే వంతెన ఇటీవల ఎక్కడ ప్రారంభించబడింది?**
1. జమ్ము అండ్ కాశ్మీర్ 2. తమిళనాడు
3. గోవా 4. మహారాష్ట్ర

**37. క్రింది వాటిలో సరి అయినవి ఏవి?**
ఎ. 23వ దివ్య కళా మేళా గుజరాత్లో నిర్వహించబడింది
బి. నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 న్యూఢిల్లీలో నిర్వహించబడింది
సి. ప్రవాసి భారతీయ సమ్మాన్ అవార్డు- 2025 సౌదీ అరేబియా లోని ప్రఖ్యాత భారతీయ వైద్యుడు డాక్టర్ సయ్యద్ అన్వర్ ఖుర్షీదికి దక్కింది
డి. 8వ నేషనల్ ఆర్గానిక్ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ను న్యూఢిల్లీలో నిర్వహించారు
1. ఎ, బి , సి మాత్రమే 2. బి, సి,డి మాత్రమే
3. ఎ, సి , డి మాత్రమే 4. ఎ, బి, సి , డి

**జవాబులు :**
1.2 2.1 3.4 4.3 5.4 6.4 7.1 8.1 9.3 10.1 11.1 12.4 13.4 14.1 15.4 16. 1 17.3 18.3 19.1 20.1 21.3 22.1 23.2 24.1 25. 3 26.4 27.1 28.4 29.1 30.4 31.4 32.4 33.3 34.4 35.4 36.1 37.4



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



**నగరాల పేర్ల మార్పు**

- రాజస్థాన్ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల పేర్లను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ఫిబ్రవరి 2026లో అసెంబ్లీలో ఈ మార్పులను ప్రకటించారు.

ఆ నగరాల వివరాలు ఇక్కడ ఉన్నాయి:

- మౌంట్ ఆబూ (Mount Abu): రాష్ట్రంలోని ఏకైక హిల్ స్టేషన్ అయిన దీని పేరును ఆబూ రాజ్ (Abu Raj) గా మార్చారు.
- జహాజ్‌పూర్ (Jahazpur): భిల్వారా జిల్లాలోని ఈ చారిత్రక పట్టణం పేరు ఇకపై యజ్ఞపూర్ (Yagyapur) గా పిలువబడుతుంది.
- కామా (Kama): భరత్‌పూర్ జిల్లాలోని ఈ నగరం పేరును కామవన్ (Kamvan) గా మార్చారు.

**కోట-బుండి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం**

- రాజస్థాన్లోని కోట-బుండి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి పునాది రాయి పడింది.
- మార్చి 7, 2026న ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు
- రాజస్థాన్లోని కోట-బుండి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం 1,507 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్. శంభుపురలో 440.06 హెక్టార్లలో నిర్మితమవుతున్న ఈ కొత్త విమానాశ్రయం, Airbus A321 వంటి పెద్ద విమానాలకు అనుకూలంగా ఉంటుంది. 2027 నాటికి అందుబాటులోకి వచ్చే ఈ విమానాశ్రయం, హదౌతి ప్రాంత విద్యా, పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునిస్తుంది.
- కోటా విద్యా కేంద్రం (Coaching Hub) మరియు పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.
- ప్రస్తుతం ఉన్న చిన్న విమానాశ్రయానికి ప్రత్యామ్నాయంగా, ఆధునిక సదుపాయాలతో ఈ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది.
- హదౌతి ప్రాంతంలోని పర్యాటకం మరియు వాణిజ్య రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయి.

**పాజెక్టు టైగర్**



దేశంలో 1973, ఏప్రిల్ 1న ప్రాజెక్టు టైగర్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 55 టైగర్ రిజర్వులు ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బందీపూర్ అభయారణ్యంలో దేశంలోనే తొలి టైగర్ రిజర్వును ఏర్పాటు చేశారు. 53వ టైగర్ రిజర్వ్‌గా ఛత్తీస్‌ఘడ్‌లోని గురు ఘాసీదాస్ జాతీయ పార్క్‌ను, 54వదిగా రాజస్థాన్ లోని ధోల్‌పూర్ కరౌలీని, 55వదిగా మధ్యప్రదేశ్‌లోని వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వును ప్రకటించారు.

**తెలంగాణలోని టైగర్ రిజర్వులు :**

పులుల మనుగడ, వృద్ధిని నిర్ధారించే లక్ష్యంతో తెలంగాణలో రెండు పులుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ : ఇది నల్లమల కొండ ప్రాంతాల్లో ఉంది. ఈ రిజర్వ్ నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల వ్యాప్తంగా సుమారు 2,611 చ.కి.మీ. విస్తీర్ణంలో విస్తరించి ఉన్నది.

కవాల్ టైగర్ రిజర్వ్ : ఇది మంచిర్యాల, నిర్మల్, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో విస్తరించి ఉన్నది. ఈ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా, బఫర్ జోన్ కలిపి సుమారు 2,105 చ.కి.మీ. విస్తీర్ణం లో ఉంటుంది. ఇది మహారాష్ట్ర లోని తాడోబా అంధేరి టైగర్ రిజర్వ్, ఛత్తీస్‌ఘడ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వులకు కారిడార్‌గా ఉన్నది. ఈ రిజర్వుల మధ్య పులుల వలసలు సాగుతుంటాయి.

**కునో కు కొత్తగా 9 చిరుతలు**

- మధ్యప్రదేశ్లోని కునో నేషనల్ పార్కోకి బోట్స్వానా నుండి కొత్తగా 9 చిరుతలు చేరుకున్నాయి.
- ఈ చిరుతలు 2026, ఫిబ్రవరి 28 శనివారం నాడు కునో నేషనల్ పార్కు చేరుకున్నాయి.
- మొత్తం 9 చిరుతలలో 6 ఆడ మరియు 3 మగ చిరుతలు ఉన్నాయి.
- బోట్స్వానా చిరుతల రాకతో కునో మరియు గాంధీ సాగర్ కలిపి భారతదేశంలో మొత్తం చిరుతల సంఖ్య 48కి పెరిగింది (వీటిలో భారతదేశంలో జన్మించిన 28 పిల్లలు కూడా ఉన్నాయి).
- వీటిని బోట్స్వానా నుండి భారత వైమానిక దళానికి చెందిన C-17 గ్లోబ్మాస్టర్ విమానంలో గ్వాలియర్కు, అక్కడి నుండి హెలికాప్టర్ల ద్వారా కునో పార్కు తరలించారు.

**దేశంలో చిరుతల సంఖ్య 53...**

- భారతదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ చీతాకు ఊతం ఇస్తూ, దేశంలోని మొత్తం చిరుతల సంఖ్య అర్ధ శతాబ్దపు మార్కును దాటింది, నమీబియన్ చిరుత జ్వాలా, అకా సియాయా, మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో ఐదు పిల్లలకు జన్మనిచ్చింది - ఇది సెప్టెంబర్ 17, 2022 నుండి భారతదేశంలో ఆఫ్రికన్ చిరుతలకు మొదటి నివాసంగా ఉంది.
- జ్వాలకు జన్మించిన ఐదు చిరుతలు భారతదేశంలో విజయవంతమైన పదవ సంతానంగా నిలిచాయి. ఈ తాజా పరిణామం కునో నేషనల్ పార్క్ లోని ఆరు వయోజన ఆడ చిరుతలు ఇప్పుడు విజయవంతంగా పునరుత్పత్తి చేశాయని కూడా సూచిస్తుంది.
- ఈ తాజా పరిణామం తరువాత, భారతదేశంలోని చిరుతల సంఖ్య - కునో నేషనల్ పార్కు మరియు గాంధీ సాగర్ వన్యప్రాణుల అభయారణ్యం (రెండూ MPలో) - 53కి చేరుకుంది, ఇందులో 33 పిల్లలు (అన్నీ కునో నేషనల్ పార్కు లో) మరియు నమీబియా, దక్షిణాఫ్రికా మరియు బోట్స్వానా నుండి 20పెద్ద చిరుతలు ఉన్నాయి, వీటిలో మూడు వయోజన దక్షణాఫ్రికా చిరుతలు గాంధీ సాగర్ వన్యప్రాణుల అభయారణ్యంలో ఉన్నాయి.



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# ఇండియన్‌పాలిటి: భారత ప్రధానమంత్రి

(గత వారం తరువాయి...)

- అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రధాన మంత్రిదే కీలక పాత్ర. ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వానికి అధికార ప్రతినిధి, జాతికి నాయకుడు మరియు సంక్షోభాల నివారణా నిర్వాహకుడు.

**ప్రధాన మంత్రి ప్రాబల్యం పెరగడానికి కారణాలు**

- రాజ్యాంగపరంగా ప్రధాన మంత్రికి ప్రత్యేక హటరీదా లేనప్పటికీ, రాజకీయంగా కీలకపాత్ర వహిస్తాడు

**మంత్రిమండలితో సంబంధం**

- మంత్రుల నియామకానికి రాష్ట్రపతికి సిఫార్సు చేస్తాడు
- శాఖల కేటాయింపు, మార్పులు చేస్తాడు
- అవసరమైతే మంత్రి రాజీనామా చేయమని కోరవచ్చు
- మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు
- మంత్రుల కార్యకలాపాలను సమన్వయం చేస్తాడు
- తన రాజీనామాతో మొత్తం మంత్రిమండలిని రద్దు చేయగలడు

**రాష్ట్రపతితో సంబంధం**

- రాష్ట్రపతి మరియు మంత్రిమండలి మధ్య ప్రధాన సంబంధాధికారి
- ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేయాలి
- అవసరమైన సమాచారం అందించాలి
- రాష్ట్రపతి కోరితే మంత్రివర్గం పరిశీలనకు విషయాలు ఉంచాలి
- ముఖ్య నియామకాలపై సలహా ఇస్తాడు

**పార్లమెంట్‌తో సంబంధం**

- లోక్‌సభ నాయకుడు
- పార్లమెంట్ సమావేశాలు నిర్వహించమని సలహా ఇస్తాడు.
- లోక్‌సభ రద్దు చేయమని సిఫార్సు చేయగలడు.
- ప్రభుత్వ విధానాలను ప్రకటిస్తాడు.
- నీతి ఆయోగ్ అధ్యక్షుడు.
- విదేశాంగ విధాన రూపకర్త.
- ప్రభుత్వ ప్రధాన ప్రతినిధి.
- అత్యవసర పరిస్థితుల్లో నాయకత్వం వహిస్తాడు.




- అధికార పార్టీ నాయకుడు.
- పరిపాలనా వ్యవస్థ రాజకీయ అధిపతి.

డా. B. R. Ambedkar ప్రకారం, "మన రాజ్యాంగంలో అమెరికా అధ్యక్షుడితో పోల్చదగిన పదవి రాష్ట్రపతి కాదు, ప్రధానమంత్రి."

**ఇతర అధికారాలు**

నీతి ఆయోగ్‌కు, జాతీయాభివృద్ధి మండలి, జాతీయ సమగ్రతా మండలి, అంతర్ రాష్ట్ర మండలి, జాతీయ భద్రతా మండలి, జాతీయ జలవనరుల మండలి, విపత్తు నిర్వహణ మండలి, జాతీయ నైపుణ్యత అభివృద్ధి మండలి, మొదలగు వాటికి చైర్మన్ గా వ్యవహరిస్తారు.

**ముఖ్యమంత్రులుగా ఉన్న తరువాత ప్రధాన మంత్రులైన వారు**

- Morarji Desai
- Charan Singh
- V. P. Singh
- P. V. Narasimha Rao
- H. D. Deve Gowda
- Narendra Modi

**Practice Bits**

**1. భారతదేశంలో పార్లమెంటరీ పాలన వ్యవస్థను ఏమని కూడా అంటారు?**

A) Presidential System
B) Federal System
C) West Minister System
D) Cabinet Dictatorship

Answer: C) West Minister System

**2. భారతదేశంలో వాస్తవ కార్యనిర్వాహక అధికారాలు ఎవరి వద్ద ఉంటాయి?**

A) రాష్ట్రపతి
B) ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి
C) లోక్‌సభ స్పీకర్
D) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

Answer: B) ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి

**3. ప్రధానమంత్రి మరియు మంత్రి మండలికి సంబంధించిన వివరాలు భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణలలో ఉన్నాయి?**

A) 52, 53, 54 B) 72, 73, 74
C) 74, 75, 78 D) 80, 81, 82

Answer: C) 74, 75, 78

**4. రాష్ట్రపతి మంత్రి మండలి సలహాను తప్పనిసరిగా పాటించాలి అనే పదాన్ని చేర్చిన రాజ్యాంగ సవరణ ఏది?**

A) 44వ సవరణ B) 42వ సవరణ
C) 52వ సవరణ D) 91వ సవరణ

Answer: B) 42వ సవరణ (1976)

**5. రాష్ట్రపతి మంత్రి మండలి నిర్ణయాన్ని పునఃపరిశీలనకు పంపవచ్చు అనే అంశాన్ని చేర్చిన రాజ్యాంగ సవరణ ఏది?**

A) 42వ సవరణ B) 44వ సవరణ
C) 91వ సవరణ D) 86వ సవరణ

Answer: B) 44వ సవరణ (1978)

**6. కేంద్ర మంత్రిమండలి మొత్తం సభ్యుల సంఖ్య లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో ఎంత శాతం మించరాదు?**

A) 10% B) 12%
C) 15% D) 20%

Answer: C) 15%

**7. కేంద్ర మంత్రిమండలి సంఖ్యపై పరిమితిని విధించిన రాజ్యాంగ సవరణ ఏది?**

A) 42వ సవరణ
B) 44వ సవరణ
C) 91వ సవరణ
D) 73వ సవరణ

Answer: C) 91వ సవరణ



**సత్య ఇర్గదిండ్ల**
ఫ్యాకల్టీ, 9177323403

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 8 - మార్చి 14**

- అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు చెందిన నౌకలనే హోర్ముజ్ జలసంధి గుండా అనుమతించడం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. ఇతర దేశాల నౌకలు స్వేచ్ఛగా హోర్ముజ్ గుండా ప్రయాణించవచ్చని తెలిపారు.
- యుద్ధం కారణంగా ఒక్క ఇరాన్లోనే 30 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి శరణార్థి సంస్థ (యూఎన్హెచ్సీఆర్) వెల్లడించింది.
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీను హత్య చేసినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ అలీ లారీజానీ హెచ్చరించారు.
- ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాక్ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల వేతనాల్లో 5 శాతం నుంచి 30 శాతం వరకూ కోత విధించాలని నిర్ణయించింది.
- ఇరాన్ చమురుకు వ్యూహాత్మక హబ్గా ఉన్న ఖర్గ్ ఐలాండ్పై అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత శక్తివంతమైన దాడులు జరిపింది.
- యుద్ధం ద్వారా ఇరాన్లో పాలనా మార్పు సాధ్యం కాకపోవచ్చని, ఇరాన్ ప్రజలే తిరుగుబాటు చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు.
- టెక్సస్ లోని బ్రౌన్స్విల్లేలో నిర్మిస్తున్న చమురు శుద్ధి కర్మాగారం కోసం అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ (ఏఫ్ఆర్)తో రిలయన్స్ సంస్థ రూ.27.6 లక్షల కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది.
- ఇజ్రాయెల్-అమెరికాలతో జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ తాజాగా ఖొర్రంషెహర్-4 క్షిపణులను బయటకు తీసింది. ఈ నాలుగో తరం క్షిపణిని ఖైబర్ అని కూడా పిలుస్తారు. ఇది మధ్యస్థాయి బాలిస్టిక్ క్షిపణి. రెండు వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. దాదాపు 1500 కిలోల వార్హెడ్ను (పేలుడు పదార్థాన్ని) ఈ క్షిపణి మోసుకెళ్లగలదు.
- నేపాల్లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో మాజీ మేయర్ బాలేంద్ర షా(బాలెన్)కు చెందిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ(ఆర్ఎస్పీ) నేపాల్ ప్రతినిధుల సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మెజారిటీ సాధించి అధికారం చేపట్టనుంది.


## రాష్ట్రీయం

**మార్చి 8 - మార్చి 14**

- మాతృభాష పరిరక్షణ చర్యల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్లో ప్రాథమిక విద్యను తెలుగులోనే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం అమరావతిలో ఏర్పాటుచేశారు.
- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగించారు.
- తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతలు స్వీకరించారు.
- మంచిరేవుల బీరప్పగుడి గుట్ట మీద వేల ఏళ్లనాటి శిలా స్ఫటికాన్ని(క్వర్ట్జ్) గుర్తించారు.
- హైదరాబాద్ చుట్టూ ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రైల్(ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పన కోసం అవసరమైన సర్వే నిర్వహించేందుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది.
- టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు
- విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఎంఎస్వీఎస్ ప్రభాకర్ను ఎంపిక చేశారు.






## జాతీయం

**మార్చి 8 - మార్చి 14**

- పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. పశ్చిమ బెంగాల్లో ఏప్రిల్ 23, 29వ తేదీల్లో, తమిళనాడులో ఏప్రిల్ 23న, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ నిర్వహింస్తారని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు
- అసోం ప్రభుత్వం కుకీ, హమర్ గ్రూపులతో శాంతి ఒప్పందాలను చేసుకుంది.
- ప్రముఖ తమిళ సాహితీవేత్త, సినీ పాటల రచయిత, కవి వైరముత్తు రామస్వామికి దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ్ పురస్కారం లభించింది.
- లడక్కు చెందిన పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్చుక్ జైలు నుంచి విడుదలయ్యారు.
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్పై అభిశంసనను ప్రతిపక్షాలు పార్లమెంటు ఉభయసభల్లో ప్రవేశపెట్టాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్ను సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానంలో ఉంటుంది.




అభిశంసన నోటీసులు పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కనీసం లోక్సభలో 100 మంది, రాజ్యసభలో 50మంది సభ్యులు సంతకాలు చేయాలి. ఈ నోటీసులను పార్లమెంటులోని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. దాన్ని ఆమోదించాలంటే సభలోని మొత్తం సభ్యుల్లో మెజారిటీతో పాటు, హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం.

- తమిళనాడులో వీ.కే. శశికళ కొత్త రాజకీయ పార్టీ 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' ని ప్రకటించారు.
- పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడికి భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి, యుద్ధాన్ని ఆపి శాంతియుతంగా చర్చించుకోవాలని సూచించారు.
- దాదాపు 13 ఏళ్లుగా కోమాలో ఉండి జీవచ్ఛవంలా మారిన 32 ఏళ్ల హరీశ్ రాణా కారుణ్య మరణానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.
- భారత్లో చైనా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ) పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది.
- ప్రముఖ చరిత్రకారుడు కేఎన్ ఫణిక్కర్ మృతి చెందారు.
- లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- 2021-25 కాలానికి సంబంధించి ఆయుధ దిగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నట్టు స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిప్రీ) తాజా నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఉక్రెయిన్ తొలి స్థానంలో ఉంది.
- భారత దేశం నుంచి బ్రహ్మోస్ క్షిపణులు కొనుగోలుకు ఇండోనేషియా ఒప్పందం కుదుర్చుకుంది.
- అటవీ ఉత్పత్తులకు భారత అటవీ, కలప ధ్రువీకరణ పథకం(ఐఎఫ్డబ్ల్యూసీఎస్) కింద దేశంలోనే 'ప్రమాణ్' పొందనున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కానుంది.
- గువాహటికి చెందిన 17 ఏళ్ల మయాంక్ చక్రవర్తి భారత 94వ గ్రాండ్ మాస్టర్ (జీఎం)గా నిలిచాడు.
- రోజర్ బిన్నీ, రాహుల్ ద్రవిడ్, మహిళా క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ సీకే నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు.
- భారత క్రికెట్ జట్టు వన్డే, టెస్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రతిష్ఠాత్మక బీసీసీఐ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.

## విద్య, ఉద్యోగ సమాచారం



**11,127 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్పీ) పోస్టులు**

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో 11,127 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్పీ) పోస్టులను భర్తీ చేయటానికి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్బీ) షార్ట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ను త్వరలో విడుదల చేస్తుంది. ఈ పోస్టులకు ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ మే 15 నుంచి ప్రారంభం కానుంది. దరఖాస్తులను జూన్ 14, 2026వ తేదీ వరకు స్వీకరించనున్నారు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతిలో ఉత్తీర్ణతతోపాటు ఐటీఐ లేదా మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ఆటోమొబైల్ ఇంజనీరింగ్లో డిప్లొమా లేదా బీఈ/బీటెక్ గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆన్లైన్ రాత పరీక్షలు, మెడికల్ పరీక్షలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా ఉద్యోగాల ఎంపిక ఉంటుంది.

**రైల్వే రిక్రూట్మెంట్ సెల్లో 2801 అప్రెంటిస్ ఖాళీలు**

దక్షిణాదిలోని సౌత్ సెంట్రల్ రైల్వే (SCR) రీజియన్లలో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్మెంట్ సెల్ (RRC) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 2,801 అప్రెంటిస్ పోస్టులను వివిధ విభాగాల్లో భర్తీ చేయనుంది. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, పర్సనల్, ఎస్ అండ్ టీ వంటి విభాగాల్లో ఈ ఖాళీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 11, 2026వ తేదీ నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమైనాయి.

- ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతిలో అర్హత సాధించి ఉండాలి. అలాగే ఏసీ మెకానిక్, కార్పెంటర్, సీఓపీఏ, డీసిల్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫిట్టర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, మెషినిస్ట్, ఎంఎంటీఎం, మోటర్ మెకానిక్, పెయింటర్, వెల్డర్.. విభాగంలో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2026 ఏప్రిల్ 11వ తేదీ నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీకి ఐదేళ్లు, ఓబీసీకి మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ, ఈఎస్ఎం అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.



- ఈ అర్హతలు కలిగిన వారు ఆన్లైన్ విధానంలో ఏప్రిల్ 11, 2026వ తేదీ రాత్రి 11.59 గంటలలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో అభ్యర్థుల తప్పనిసరిగా రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. అయితే ఎస్సీ, ఎస్టీ, మహిళలు, థార్డ్ జండర్ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్షలేకుండానే విద్యార్హతల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ రైల్వే యూనిట్లలో ఏడాది పాటు ట్రెనింగ్ అందిస్తారు. నిబంధనల మేరకు శిక్షణ సమయంలో ప్రతి నెలా స్టైపెండ్ చెల్లిస్తారు.
- ఇతర వివరాలు https://scr.indianrailways.gov.in వెబ్ సైట్లో తెలుసుకోవచ్చు.

**తెలంగాణ పాలిసెట్ - 2026**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు సీట్ల భర్తీకి తెలంగాణ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 (టీజీ పాలిసెట్) నోటిఫికేషన్ విడుదలైంది. పాలీసెట్లో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్, టెక్నాలజీ, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, ఫిషరీస్ వంటి తదితర కోర్సుల్లో సీట్లు కేటాయిస్తారు. ఇప్పటికే పాలీసెట్ ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఎలాంటి ఆలస్య రుసుములేకుండా ఏప్రిల్ 20, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. మే 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

పాలీసెట్కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదోతరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే ఈ ఏడాది మార్చిలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.500, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.250 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగా దరఖాస్తు చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు..**

- ఆన్లైన్ రిజిస్ట్రేషన్కు చివరి తేదీ: ఏప్రిల్ 20, 2026.
- రూ.100 ఆలస్య రుసుముతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఏప్రిల్ 21, 2026.
- రూ.300 ఆలస్య రుసుముతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఏప్రిల్ 22, 2026.
- తెలంగాణ పాలీసెట్ 2026 రాత పరీక్ష తేదీ: మే 13, 2026.

**ఆర్ఐఎంసీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్**

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదలైంది. డెహ్రాడూన్లో గల కాలేజీలో 8వ తరగతిలో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 7న పరీక్ష జరుగుతుంది. నోటిఫికేషన్ కోసం scert. telangana.gov.in వెబ్సైటు సంప్రదించాలి. ఇతర వివరాలు, సందేహాల నివృత్తికి 85208 66771 నంబరును సంప్రదించాలి.